నేటి దినపత్రిక
# సూర్య
శనివారం
23 డిసెంబర్ 2023
పేజీలు 8
పల్నాడు జిల్లా

# తగ్గేదే లే..!!



**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

**ఎమ్మెల్యేల స్థానభ్రంశంపై.. ఏమైనా ముందుకే..!!**

- వెనక్కుతగ్గని అధినేత జగన్
- ప్రతిపక్షాల విమర్శలకు మంత్రుతో కౌంటర్లు
- సీఎం నిర్ణయం పట్ల పార్టీలో సానుకూలం
- అసంతృప్తులకు ప్రత్యామ్నాయం
- ప్రతిపక్షాలకు అంతుపట్టని సిఎం జగన్ వ్యూహం
- ముందస్తు ఎన్నికలు లేవని తేల్చి చెప్పిన సీఈసీ
- పరిష్కారానికి చాలా సమయం ఉందంటున్న వైసిపి

కేంద్ర ఎన్నికల సంఘం తేల్చేసింది.గతతీ కొంత కాలంగా రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు వస్తున్నాయని ప్రచిరం జరుగతుతోన్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రప్రభుత్వం పదవీ కాలం 2024 జూన్ 16తో ముగియనున్న క్రమంలో ముందస్తు ఎన్నికలు ఉండవని స్పష్టం చేసింది.సార్వత్రిక ఎన్నికలతోపాటుగానే ఎన్నికలు నిర్వహిస్మాని అప్పుడు అరుణాచలప్రదేశ్, సిక్కిం, ఒడిస్సా రాష్ట్రాలకు కలిపి ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడంతో రాజకీయ పార్టీలు తమ ప్రయత్నాలను నింపాదిక చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది.2024 ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని విసీత ప్రచారం జరిగిన నేపథ్యంలో పార్టీలన్నీ ఎలరుంఫ్త అయ్యాయి. పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్దం చేస్తున్నాయి.ఎమ్మెల్యే అభ్యర్ధులను ఎంపిక చేసే పనిలో ప్రధాన పార్టీలు నిమగ్న మయ్యాయి. అయితే, ఆరుమాసాల ముందే అభ్యరులను ప్రకటిస్తే నియోజకవర్గాలలో ఎన్నికలకు సంబంధించిన అన్నీ పనులు చేసుకోవడంతో పాటుగా సమయం వచ్చేలోగా అన్నింటికి సిద్దంగా ఉండేందుకు కోసం అభ్యర్ధులను ఎంపిక చేయాలన్న భావనలో ఎవరికి వారు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా అధికార వైసిపి వ్యూహాత్మకంగా అభ్యర్ధులను ఎంపిక మిగతా 3వ పేజీలో



## యువగళం సభతో... వైసీపీలో ఓటమి భయం

- నవ శకం ఆరంభం
- టిడిపి జనసేన పొత్తు చారిత్రాత్మకం
- 150 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలు టిడిపి వశం
- చంద్రబాబు విజినరీ, జగన్ ప్రిజనరీ
- మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు

నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా
విజయోత్సవ సభతో యువగళం విజయోత్సవ సభ తో వైసిపి లో ఓటమి భయం పట్టుకుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి మిగతా 3వ పేజీలో

**ఆర్టిఏ నిబంధన ప్రకారం సంవత్సరానికి ఒకసారి వాహనదారులకు ఇన్సూరెన్స్ లు తప్పనిసరి. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్టిఏ అధికారులు నకిలీ ఇన్సూరెన్స్లను ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వాహనదారులు కూడా నిబంధనల ప్రకారం భీమా సంస్థలకు అధిక మొత్తం చెల్లింపులను తప్పించుకోవడానికి అమాయకంగా నకిలీ ఇన్సూరెన్స్ బారిన పడుతున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ తరహా వ్యాపారం జోరుగా సాగుతుంది.**

**నరసరావుపేట మేజర్ న్యూస్**

# జోరుగా నకిలీ ఇన్సూరెన్స్లు

- లంచాల మత్తులో అధికార్లు
- ఏడాదికి ఒకసారి తప్పనిసరి
- ఆర్టిఏ ఏజెంట్ల ద్వారా వసూళ్లు
- లక్షల్లో నకిలీ ఇన్సూరెన్స్లు
- బాధితులకు అందని ప్రమాద బీమా




ఆర్టీఏ నిబంధనల ప్రకారం ప్రతి వాహనానికి ప్రతి ఏటా ఇన్సూరెన్స్ చెల్లించాల్సి ఉంది. ఇన్సూరెన్స్ చెల్లిస్తేనే ఆ వాహనంపై లావాదేవీలను జరుపుతారు. వాహనాలకు ఇన్సూరెన్స్ పత్రాలు ఇచ్చేందుకు పదుల సంఖ్యలో బీమా సంస్థలు ఉన్నాయి. ఏడాదికి ద్విచక్ర వాహనానికి రూ.1,400, ఆటోకు రూ.7,851లు, లైట్ గూడ్స్ వెహికల్కు రూ.18,600, ట్రాక్టర్కు రూ.14,500, లారీకి రూ.35,000 ఇన్సూరెన్స్ చెల్లించాల్సి ఉంది. వీటితో పాటు పలు ట్రాన్స్పోర్ట్, నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనాలకు ప్రతి ఏటా ఇన్సూరెన్స్ చెల్లించాల్సి ఉంటుంది. ప్రమాదం జరిగిన సమయంలో వాహనం, వాహన యజమానికి, బయట వ్యక్తులు గాయపడిన సమయంలో సంస్థ నిబంధనలు ప్రకారం బీమాను వర్తింపజేస్తారు. కానీ బీమా సంస్థకు ఇన్సూరెన్స్ చెల్లించాలంటే ఎక్కువ ధర ఉండడంతో ఎక్కువ మంది వాహనదారులు నకిలీ పత్రాలు తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. ఎక్కువగా ఆటో, బైక్, ఎల్జీవీ, ట్రాక్టర్ మిగతా 3వ పేజీలో

## వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి నుండి పోటీ చేస్తా

**ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ "చిట్టా"**



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: వచ్చే సాధారణ ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం నుండి వైసీపీ పార్టీ తరఫున పోటీ చేస్తానని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం రాత్రి మండల కేంద్రమైన నకరికల్లో జరిగిన పలు కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన బర్త్ డే కేకును విజయ భాస్కర్ రెడ్డి కట్ చేసి పార్టీ కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన స్వయంగా నిర్వహిస్తున్న "జయహో జగనన్న" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ఇప్పటివరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టి నిర్వహించిన పలు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. పార్టీ అధిష్టాన నిర్ణయం మేరకు తాను 2024 లో జరిగే సాధారణ ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం నుండి వైసీపీ పార్టీ తరఫున తప్పక పోటీ చేస్తానని మరో మారు చెప్పారు. ఈ మేరకు పార్టీ అధిష్టాన%శీ%కు తనపై మంచి నమ్మకం ఉందని, తప్పక సీటు వస్తుందని తాను ఆశిస్తున్నట్లు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## "దేశం" తీర్థం పుచ్చుకున్న వివిధ పార్టీలకు చెందిన దళిత సంఘాల నేతలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:సత్తెనపల్లి పట్టణంలో మాజీ మంత్రి వర్యులు "కన్నా" క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నియోజకవర్గ దళిత సంఘాల నేతలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలోని అధికార పార్టీ వైసీపీ నుండి జిల్లా మాజీ కార్యదర్శి తాళ్లూరి రామారావు, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు జంగాల శ్రీనివాస్, వైసీపీ నాయకులు బండారు ఏలియా, మన్యం సాగర్, ముట్లూరు సురేష్, నందిగామ రాంబాబు, చాట్ల సాగర్, బండారు రాజు, జొన్నలగడ్డ జ్వాల నరహరి, కట్టమూరు ఏసురత్నం, మాధవ్, వేగా డిజిటల్ నూరుల్లా తదితరులు మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన దళిత సంఘాల నేతలకు పార్టీ కండువాలు వేసి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మాజీ వైస్- చైర్మన్ ఆతు కూరి నాగేశ్వం రావు, నాయకులు ఆళ్ల సాంబయ్య, నియోజకవర్గ తెలు గు మహిళా అధ్యక్షురాలు గొర్రెపాటి సుశీల, దళిత సంఘాల నేతలు అంకాల ప్రభు దాసు,బొక్క సంగీతరావు, బండారు నాగరాజు, గుంటూరు ఆశీర్వాదం, బొజ్జ కాంతారావు, కందుల జార్జి,ఎల్ రవి, వెంకట్రావు, రామారావు, రమేష్ గారు, చిలకా చంటి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: పెదకూరపాడు లో 11వ రోజు నిరసన కార్యక్రమం చేస్తున్నటువంటి అంగన్వాడీలకి సంఘీభావం తెలియజేసిన తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి విడనాడి అంగన్వాడీలకు సంబంధించినటువంటి డిమాండ్స్ ని పరిష్కరించాలని అన్నారు. పెద్దకూరపాడు లో అంగన్వాడీ లు రోజుకో విధంగా వినూత్నమైనటువంటి నిరసన కార్యక్రమాలు చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరమైనటువంటి విషయం ఇప్పటికైనా ప్రభుత్వం మందువైఖరి విడనాడి సమస్యల పరిష్కరించాలని గంగాధర అన్నారు. ముఖ్యంగా అంగన్వాడి వాళ్లు కోరుకునేది కనీస వేతనం 26000 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం దిగి రాకపోతే నిరసన కార్యక్రమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని గంగాధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకూరపాడు నియోజకవర్గ సిపిఐ నాయకులు మునుగోటి శ్రీనివాసరావు కొల్లి లక్ష్మీ నరసమ్మ సామ్రాజ్యం రాణి జ్యోత మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిగా కొనసాగే హక్కు అర్హత "మోడీ"కి లేదు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బిజెపి పై నిరసన కార్యక్రమం జరిగింది. దేవాలయం లాంటి పార్లమెంటులో జరిగిన దాడిని ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్ అధ్యక్షుడు వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఇన్చార్జి చుక్కా చంద్రపాల్ మాట్లాడారు. ఇద్దరు దుండగులు పార్లమెంట్లో చొరబడి స్మోక్ బాంబు వేస్తే నోరు విప్పడానికి భయపడే ప్రధానమంత్రి మోడీ, దేశానికి ప్రధానిగా కొనసాగే హక్కు అర్హత లేదని, వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దాడి సంఘటనపై చట్టసభల్లో జరిగే చర్చలలో పార్లమెంటు మీద జరిగిన దాడిని ప్రశ్నిస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి లోని రాజకీయ పార్టీలకు చెందిన 146 మంది ఎంపీలను సస్పెన్షన్ చేయటం అనాగరిక చర్య అని ఆయనన్నారు. ప్రజాస్వామ్యాన్ని గొంతు నులమటం కింద వస్తుంది.. ఇలా జరగటాన్ని సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది... పార్లమెంటులో అర్థవంతమైన చర్చలు జరిగినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యానికి విలువ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పిసిసి కార్యదర్శి మాదంశెట్టి వేదాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే మూర్తి, ముప్పాళ్ళ మండలం అధ్యక్షులు కోట ఆనంద్, సేవాదళ్ మోహన్ రావు, బీసీ సెల్ శంకర్, జెట్టి శేఖర్, మద్దు గౌతమ్, మైనార్టీ కరీం, సుభాని, అమీర్ తదితర పాల్గొన్నారు.

## విపక్షాల అధ్వర్యంలో మోడీ హటావో, దేశ్ కి బచావో కార్యక్రమం




పిడుగురాళ్ళ రూరల్, మేజర్‌న్యూస్:కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఇండియా కూటమి పార్టీలు సమిష్టిగా పార్లమెంటు మీద జరిగిన భద్రతా వైఫల్యాన్ని ప్రశ్నించిన 143 ఇండియా కూటమి ఎంపీల గొంతునొక్కిన మోడీ దుర్మార్గ విధానానికి వ్యతిరేకంగా,ప్రజాస్వామ్యాన్ని చీకటి మయం చేసి, పార్లమెంటు గౌరవాన్ని తన అహంకారంతో బలహీనపరిచే కుట్రపూరిత విధానానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, సిపిఐ,సిపిఎం పార్టీలు,ప్రజా సంఘాల నాయకత్వంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని,రాజ్యాంగరక్షణ కల్పించాలని, స్వయానా దేవాలయం లాంటి పార్లమెంటుని బలహీనపరిచిన ఘటనకు హోంమంత్రి రాజీనామా చేసి, మోడీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామన్నారు. మోడీ హటావో దేశ్ కి బచావో నినాదంతో రాజ్యాంగాన్ని రక్షించుకుందామన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని రాజ్యాంగ బద్ధంగా ప్రశ్నించే గొంతుకపై నిర్బంధం ప్రయోగిస్తూ విపక్ష ఎంపీలను పార్లమెంటు నుండి సస్పెండ్ చేస్తూ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తున్నారని,తక్షణమే మోడీని గద్దె దించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు, నియోజక వర్గ ఇన్ ఛార్జ్ తియ్యగూర యలమందారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మల్లెంశెట్టి లక్ష్మణరావు,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కేతావతు శ్రీనివాసనాయక్,నియోజక వర్గ ఓబీసీ సెల్ అధ్యక్షులు మంతెన నరసింహా రావు,సిపిఎం నాయకులు తెలకపల్లి శ్రీనివాసరా వు,సిపిఐ నాయకులు జై కృష్ణ నాయక్,పిడిఎం నాయకులు కె.శ్రీనివాసరావు,భారత్ బచావో నాయకులు ఎస్.కె.సర్దార్,సిపిఐ శ్రీనివాసరాజు, పి.సుజాత, సిపిఐ మహిళా నాయకురాలు సరస్వతి బాయి, లక్ష్మి,సిపిఎం నాయకులు యలగాల వెంక టేశ్వర్లు, శ్రీరాములు,నాగిరెడ్డి,బుంగా నాగేశ్వ రరావు,బి. వెంకటేశ్వర్లు,హైదరాలి,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సిరి పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్ పిడుగురాళ్ల యూనిట్ ఏపీ ఎన్జీవో సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక. పిడుగురాళ్ల పరిధిలోని మాచవరం, దాచేపల్లి మండలాలపరిధిలోని ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షునిగా దామర పట్టాభి, కార్యదర్శిగా ఇసర జుల వెంకట అప్పారావు, కోశాధికారిగా మన్నవ సాగర్ బాబు, అసోసియేట్ అధ్యక్షరాలుగా రామ గురవమ్మ , ఉపాధ్యక్షులుగా ప్రభాకర్ రావు, శ్రీని వాసరావు, శౌంఠిరెడ్డి సైదారెడ్డి, ఉమెన్ వింగ్స్ కార్యదర్శి గా భారతి, సంయుక్త కార్యదర్శులుగా శాంతమ్మ, శ్రీనివాసరావు, రవిని ఎన్నుకోవడం జరిగింది. గుంటూరు జిల్లా నుండి పరిశీలకునిగా శ్యామ్ సుందర శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గుంటూరు జిల్లా వారు కార్యక్రమాన్ని పర్యవేక్షించడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సతీష్ కుమార్ వివిధ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు, మూడు మండలాల ఉద్యోగస్తులు పాల్గొనడం జరిగింది.

## వైకుంఠ ఏకాదశి కి... ముస్తాబై న రాజుపాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం



రాజుపాలెం ప్రతినిధి, మేజర్‌న్యూస్: వైకుంఠ ఏకాదశి కి మండల కేంద్రమైన రాజుపాలెం పద్మావతి, గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ముస్తాబయింది. శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ ట్రస్ట్ పొత్తూరి వెంకటరమ సుబ్బారావు దంపతులు పేర్కొన్నారు. ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. భక్తులు వేలాదిమందిగా ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించాల్సింది గా కమిటీ సభ్యులు కోరారు.

## అంగన్వాడీల ఉద్యమానికి కాంగ్రెస్ మద్దతు

పిడుగురాళ్ళ రూరల్, మేజర్‌న్యూస్: సమస్యల పరిష్కారం కోసం గత కొన్ని రోజులుగా ఉద్యమ బాట పట్టిన అంగన్వాడీలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు ప్రకటించారు. అంగన్వాడీల దీక్షా శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర అధ్యక్షులు,నియోజక వర్గ ఇన్ ఛార్జ్ తియ్యగూర యలమందారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మల్లెంశెట్టి లక్ష్మణరావు,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కేతావతు శ్రీనివాసనాయక్,నియోజక వర్గ ఓబీసీ సెల్ అధ్యక్షులు మంతెన నరసింహారావు సందర్శించి,వారికి పార్టీ తరపున సంపూర్ణ మద్దతు తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## యువగళం సభతో... వైసీపీలో ఓటమి భయం

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. నవశకం వేడుకకు 5 లక్షల మందికి పైగా జనసందోహం హాజరై కార్యక్రమం విజయవంతం చేశారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , టీడీపీ ఎమ్మెల్యే, పొలిట్ బ్యూరో సభ్యుడు నందమూరి బాలకృష్ణ లను ఒకే వేదికపై చూసిన తర్వాత వైఎస్సార్సీపీలో ఓటమి భయం మొదలైందన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు కాదు, ఇది ఒక నూతన నవశకం ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. సీఎం జగన్మోహన్రెడ్డి తాడేపల్లి రాజభవనం తలుపులు బద్దలుకొట్టే వరకు సాగే యుద్ధం ఇది అన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా టీడీపీ, జనసేన పార్టీల పొత్తు చారిత్రాత్మకం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇది చాలా అవసరం అన్నారు. టీడీపీ - జనసేన పొత్తు రెండు పార్టీల వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసుకుంది కాదన్నారు. ఈ కలయిక 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం ఏర్పాటు చేసుకుందన్నారు. టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్న రోజే వైఎస్ఆర్ సీపీకి ఓటమి ఖాయమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ప్రజలు కనీసం 160 స్థానాలు, 25 ఎంపీ స్థానాల్లో టీడీపీ-జనసేన అభ్యర్థులను ఎన్నుకోవాలన్నారు. టీడీపీ జగన్ రెడ్డి అక్రమాలకు, అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ముందుకు వస్తే ఈ వైకాపా అరాచక ప్రభుత్వం మూడు నెలల్లో కూలిపోతుందన్నారు. చంద్రబాబు నాయుడు విజనరీ, జగన్ రెడ్డి ప్రిజనరీ. ఇది జగన్ రెడ్డి అహంకారానికి, ఆంధ్ర ప్రజల ఆత్మ గౌరవానికి మధ్య జరుగుతున్న యుద్ధంఅన్నారు. జగన్ రెడ్డి విద్య, వైద్యం, రహదారులతో సహా అన్ని రంగాలను నాశనం చేశారన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశను మార్చారన్నారు. రాష్ట్ర ప్రజలకు ఉపాధి, మెరుగైన వైద్యం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యతను టీడీపీ, జనసేన తీసుకుంటాయన్నారు. అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా టీడీపీ, జనసేన ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను త్వరలో తయారుచేస్తా రన్నారు. పవన్ కళ్యాణ్ ఇతర టీడీపీ నేతల సమక్షంలో అమరావతి, తిరుపతిలో జరిగే రెండు సమావేశాల్లో ఏదో ఒకదానిలో ప్రకటిస్తా రన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమిని ముందే ఊహించిన తాడేపల్లి ప్యాలెస్ జగన్ రెడ్డి దాదాపు 100 మంది ఎమ్మెల్యేలను బదిలీ చేసే పనిలో పడ్డాడన్నారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యేలను బదిలీ చేసి కొత్త ముఖాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేయాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. 2024లో ఆంధ్రప్రదేశ్లో మార్పు అత్యవసరం. ఆ మార్పు తీసుకురావడానికి టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పాటు అవుతుందన్నారు. 2024లో వైయస్సార్సీపి తిరిగి ఎన్నికైతే, ప్రజలు తమ ఇళ్లలో కూడా సురక్షితంగా ఉండలేని స్థాయికి నేరాల రేటు పెరుగుతాయన్నారు. వైయస్సార్సీపి అధికారంలో కొనసాగితే, ఆంధ్రప్రదేశ్ సహజ వనరుల నిరంతర దోపిడీ కొనసాగుతునే ఉంటుందన్నారు. సిబిఐ - ఈడీ కేసుల్లో పూర్తిగా అవినీతి కేసుల్లో కూరుకుపోయిన జగన్ లాంటి సీయం ఆంధ్రప్రదేశ్‌కి అవసరం లేదని ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. రాష్ట్రానికి అభివృద్ధి, సంపద సృష్టిలో పేరొందిన చంద్రబాబు నాయుడు లాంటి విజన్ ఉన్న నాయకుడు కావాలి. రాష్ట్రమంతా ఇప్పుడు గట్టిగా 'హలో ఏపీ, బై బై వైఎస్సార్సీపీ' అంటున్నారని యరపతినేని పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై వ్యాఖ్యలను ఖండించిన నాగ శ్రీను

**వినుకొండ మేజర్ న్యూస్:** స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో చెన్నా శ్రీనివాసరావు, పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కోంజేటి నాగశ్రీను. స్థానిక వెల్లటూరు రోడ్డులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో నాగ శ్రీను మాట్లాడుతూ చెన్నా శ్రీనివాసరావు అనే వ్యక్తికి జనసేన పార్టీకి ఏటువంటి సంబంధం లేదు. అతనికి మా పార్టీలో కనీసం సభ్యత్వం కూడా లేదు. జనసేన పార్టీ పేరుతో అతను ఏ కార్యక్రమంలో పాల్గొన్నా అది పూర్తిగా అతని వ్యక్తిగత స్వార్దం కోసమే, చెన్నా శ్రీనివాసరావు ఒక పుల్కా గాడితో సమానం అటువంటి వ్యక్తిని ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు రాబోయే ఎన్నికల్లో ఓడిపోతాను అనే అభద్రతభావంతోనే ప్రోత్సహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గురించి మరొక్కసారి చులకనగా మాట్లాడితే తీవ్ర పరిణామలు ఎదుర్కోవాల్సి ఉంటుంది అని హెచ్చరించారు. ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు ఈ స్థాయికి దిగజారి రాజకీయాలు చేస్తారని అనుకోలేదు. 2019 ఎన్నికల తరువాత సి.ఎస్.ఆర్ ను మా పార్టీ నుంచి సస్పెండ్ చేయటం జరిగింది. మూడు నెలల్లో ఎన్నికలు వస్తున్న తరుణంలో వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన స్క్రిప్ట్ ప్రకారం తను మాట్లాడుతున్నాడు. ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు 2009లో రాజకీయంగా అవకాశాన్ని ఇచ్చి ప్రోత్సహించింది మెగాస్టార్ చిరంజీవి ఈరోజు ఆ కుటుంబం గురించి ఈవిధంగా మాట్లాడించటం సరైన పద్ధతి కాదు. పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని గౌరవిస్తూ వినుకొండలో జనసేన-తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థిని 40వేల పైచిలుకు మెజారిటీతో గెలిపించుకుంటాం. ఎమ్మెల్యే ఇచ్చే ప్యాకేజీ కోసం మాత్రమే సి.ఎస్. ఆర్ ఈ విధంగా మాట్లాడుతున్నాడు. అతను కనీసం 10ఓట్లను కూడా ప్రభావితం చేయలేని స్థాయి అతనిది అని ఆరోపించారు. కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గం అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు వినుకొండ మండల ఉపాధ్యక్షులు గండికోట మణికంఠ, శావల్యాపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్, నూజెండ్ల మండల ఉపాధ్యక్షులు రజబాబు, సీనియర్ నాయకుడు పట్టణ అధ్యక్షుడు యూసఫ్ పటాన్, అనిల్ కుమార్, మరియు పట్టణ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడేది లేదు : బ్రహ్మారెడ్డి



**మాచర్ల, మేజర్ న్యూస్:** మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న తనపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువ గళం- నవ శకం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ,జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మొదటగా ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర చేపట్టినప్పుడు ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా ప్రజల కష్టాలను తెలుసుకోవాలని సంకల్పబలంతో వడిదుడుకుల మధ్య 3170 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్న యువ నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. ప్రజా బలమును కోల్పోయిన వైసీపీ పార్టీ దుర్మార్గపు ఆలోచనతో ఓట్లను గెలవాలని అక్రమ కేసులు, దౌర్జన్యాలకు పాల్పడుతుందని అన్నారు. అక్రమ కేసులకు బెదిరిపోయి పారిపోయే వ్యక్తిని కాదు అని ఈ పౌరుషాల పలనాటి గడ్డలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని, పలనాటిని అభివృద్ధి పథంలో నడిపించే అంతవరకు ఎవరికీ బెదిరేది లేదని అన్నారు. మేము పాలువాయి గ్రామానికి వెళు తుండగా మార్గ మధ్యలో మా వాహనానికి వెనుక ఉన్న వాహనం ఒక ఆటోని ఢీకొట్టడం జరిగిందని వెంటనే తాను స్పందించి వాహనాన్ని వెనక్కి తిప్పి ఆటో దగ్గరికి వెళ్లి ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించి మెరుగైన వైద్యం కోసం గురజాలలోని ప్రవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లాలని తన నాయకులకు పురమాయించానని ఆ విషయాన్ని వైసిపి తమకి ఇష్టం వచ్చిన రీతిలో కొత్త కథను సృష్టించారని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించానే తప్ప వారి కులాన్ని ప్రస్తావించలేదని, కానీ మాచర్ల నియోజకవర్గ వైసీపీ నాయకులు బ్రహ్మారెడ్డి ఎరుకల కులాన్ని దూషించినట్లు వారిని కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించినట్లు బలవంతంగా గాయపడిన వారితో అక్రమ కేసులు పెట్టించడం సిగ్గుచేటు అన్నారు. మా 60 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ కులం వారిని కులంతో దూషించడం కానీ ,మేము కూర్చొని ఇతర కులాల వారిని నిలబెట్టేటువంటి సంస్కృతి మాకు అలవాటు అవ్వలేదని చెప్పారు. ఎరుకల కాలనీలో భూ కబ్జాలకు పాల్పడింది ఎవరో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఏవైనా కార్యక్రమాలు చేస్తుంటే అల్లర్లు సృష్టించడం మాచర్ల వైసీపీ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు క్రిస్టమస్ ,ఈస్టర్ విందు వంటి కార్యక్రమాలు నిర్వహించాలంటే లా అండ్ ఆర్డర్ కు భంగం కలుగుతుంది అనే పోలీసులకు ,నిన్న పార్క్ సెంటర్ లో పాత్రికేయుల మీద దాడులు కనిపించలేదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కోసం పలనాటి ప్రజల బానిసత్వ విముక్తి కోసం నేను జైలుకు వెళ్లడానికైనా సిద్ధం అని తెలిపారు. వైసిపి నాయకులు చేస్తున్న దౌర్జన్యాలకు అంతకు అంత వడ్డీతో సహా చెల్లిస్తామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ రాజకీయ నాయకులకు తొత్తుగా మారిందని, పోలీసులు రాజకీయ యూనిఫామ్ ధరిస్తే బాగుండేదని అన్నారు. వైసిపి నాయకుల వలన నష్టపోయిన ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు నేను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి. శివారెడ్డి , జనసేన సమన్వయకర్త బూసా. రామాంజనేయులు, కార్యదర్శి పులి. హరి, బండ్ల శ్రీను. మంజుల అంజి. మంజుల వెంకటేశ్వర్లు నాగూర్ భాష. . మాచర్ల బాబు. మాచర్ల జకరయ్య. షేక్. మదీన్, పట్టణ నాయకులు దుర్గారావు, ప్రసాద్, కోమెర. లాల్ కృష్ణ,, జ్యోతి అంజి. దొడ్డ చంద్రశేఖర్. ఎస్.కె జానీ. లక్ష్మణ్, శ్రీహరి, కొమెర శీను.. బత్తుల నిమ్మల శ్రీనివాసరావు. మాచర్ల మండల అధ్యక్షులు సాంబశివరావు,వెల్దుర్తి అధ్యక్షులు మల్లయ్య, కారంపూడి అధ్యక్షులు కృష్ణ బాబు, దుర్గి అధ్యక్షులు శ్రీనివాసరావు, రెంటచింతల అధ్యక్షులు నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తగ్గేదే లే..!!

(మొదటి పేజీ తరువాయి)

చేస్తుంది. 2019లో ఏడాదికి ముందే అభ్యర్థులను ప్రకటించిన వైసిపి ఈసారి ఎన్నిలకు ఆరు మాసాల ముందునుంచే అభ్యర్థులను ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, సామాజిక సమీకరణాన్ని బేరీజు వేసుకుంటున్న వైసిపి అధిష్టానం అందుకు అనుగుణంగా అభ్యర్థుల స్థాన భ్రంశం చేస్తుంది. తెలంగాణా ఎన్నికల ప్రభావం ఆంధ్ర పడుతుందని భావిస్తున్న వైసిపి అధిష్టానం పైకి గంభీర వచనాలు చెపుతున్నా ఎక్కడో వెలితి కనిపిస్తుందన్న భావనకు వచ్చింది. దీంతో నియోజవకవర్గాలలో సక్రమంగా ప్రజామోదం లేని వారిని ఇతర ప్రాంతాలకు మారుస్తున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తునాయి. అయితే, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ఓటమి భయం పట్టుకుంది కాబట్టే ఆయన ఎమ్మెల్యేలను స్థాన భ్రంశం చేస్తున్నాడని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రతి పక్షాలు చేస్తున్న ఆరోపణలకు వైసిపి మంత్రులు ఘాటుగా స్పందిస్తున్నారు. లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో ఆయన పుట్టాడా..? నారా చంద్రబాబు పోటీ చేస్తున్న కుప్పం నియోజక వర్గంపై కూడా సెటైర్లు వేస్తు కౌంటర్లు ఇస్తున్నారు.

**సిఎం నిర్ణయంపట్ల పార్టీలో సానుకూలం :**

ఎన్నికల్లో గెలుపు గుర్రాలను ఎంపిక చేయడంలో భాగంగా సిఎం వైఎస్ జగన్ తీసుకుంటున్న నిర్ణయానికి పార్టీలో సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ విజయం సాధించడంలో భాగంగానే సిఎం నియోజకవర్గాలలో మార్పులు చేస్తున్నారన్న భావన పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. ఎన్నికలు మరో ఆరు మాసాలు ఉన్నాయిని చాల సమయం ఉన్న క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నా సరిచేసు కునేందుకు సమయం ఉందన్న భావన కూడా వ్యక్తమవుతోంది.

**అసంతృప్తుకు ప్రత్యామ్నాయం :**

టికెట్ల విషయంలో కొందరు అసంతృప్తిగా ఉన్నారన్న సంకేతాలు వెలువడిన నేపథ్యంలో అలాంటి నేతలకు ప్రత్యామ్నాయం చూపాలని జగన్ నిర్ణయించుకున్నట్లుగా పార్టీ వర్గాల నుంచి సమాచారం అందుతోంది. నియోజకవర్గఆల మార్పులలో భాగంగఽడా కొందరు నేతలు అసంతృప్తిగా ఉన్నారన్న విషయం తెలుసుకున్న సిఎం అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. అదే విధంగా టిక్కెట్లును ఆశిస్తున్న అనేక మందికి సామాజిక సమీకఅనాలప్రకారం టిక్కెట్లు ఇవ్వక పోయిన నేపథ్యంలో వారికి ఎమ్మెల్సీ, లేదా రాష్ట్ర స్థాయి కార్పోరేసన్ పదవులు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**ప్రతిపక్షాలకు అంతుపట్టని సిఎం జగన్ వ్యూహం:**

అభ్యర్థులను ఎంపిక చేయడంలో ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ వ్యూహం ప్రతిపక్షాలకు కూడా అంతుపట్టకుండా ఉందని తెలుసోంది. పైకి జగన్ ఓటమితోనే అభ్యర్థులను మార్చుతున్నారని గంభీరంగా వ్యాఖ్యానిస్తున్నా అందులో నిగూడమేమి టన్న యోచనల చేస్తున్నారు. అసలు మార్పులు ఎందుకు చేస్తున్నారు.. వారి సర్వే ఏమిటి..? సామాజిక సమీకరణం ప్రకారం చేస్తే అనేక పరిణామాలు ఎదుర్కోవాలన్న భావన ప్రతిపక్ష టిడిపి,జనసేనలకు వ్యక్తమవుతోంది. ఇప్పటికే బడుగు, బీసి వర్గాలను 60 శాతం తమ వైపుకు తిప్పుకున్న వైసిపి వారికి స్థానిక సంస్థలలో అధిక ప్రాధాన్యత కల్పించి వారిని తమవైపుకు తిప్పుకుంది. అదే విధంగా సార్వత్రిక ఎన్నికల్లో సైతం వారికి ప్రాధాన్యత కల్పించి బీసి ఓట్లను కొల్లగొడితే వైసిపికి సానుకూల పవనాలు వ్యక్తమవుతాయన్న ఆందోళన ప్రతిపక్ష టిడిపిలో వ్యక్తమవుతున్నట్లు పలువురు భావిస్తున్నారు.

# జోరుగా "నకిలీ" ఇన్సూరెన్స్‌లు

(మొదటి పేజీ తరువాయి)

యజమానులు నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలు తీసుకుంటున్నట్లు సమాచారం.

**-నకిలీలు**

బైక్‌కు రూ.200 నుంచి రూ.300, ఆటోకు రూ.1500, లైట్ గూడ్స్ వెహికల్‌కు రూ.4,000, ట్రాక్టర్‌కు రూ.500 నుంచి రూ.1,000లు తీసుకుని నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలు ఇస్తున్నారు. ప్రధానంగా హెచ్‌డిఎఫ్‌సీ, ఫ్యూచర్ జనరల్, జీఓ డిజిట్,ఇఫ్కో- టోక్యో, శ్రీరామ్ తదితర కంపెనీల మీద కొంతమంది ఏజెంట్లు నకిలీ పత్రాలు ఇస్తున్నట్లు తెలిసింది. నకిలీ ఇన్సూరెన్స్ పత్రాల జారీలో ఆటో ఫైనాన్స్ కంపెనీలు, ఆర్టిఏ ఏజెంట్లు, ఇంటర్నెట్ సెంటర్లు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. ఈ రీతిలో నకిలీ పత్రాలతో ప్రయాణించే సమయంలో ప్రమాదం జరిగితే వాహనాల యజమానులతో పాటు గాయపడిన వ్యక్తులు తీవ్రంగా నష్టపోవల్సిందే ఒక్కపైసా కూడా రాదు. పైగా ప్రమాదంలో వాహన యజమాని, లేదా బయట వ్యక్తి గాయపడినా, మృతి చెందినా బీమా సంస్థ నుంచి రూపాయి కూడా అందదు.

**-వాహనాలు**

ఆంధ్రప్రదేశ్‌లో వాహనాల సంఖ్య 2020 నాటికీ 1.3 కోట్ల వాహనాలు ఉన్నాయి. ఈ సంఖ్య 2022 నాటికి 1.5 కోట్ల కు చేరింది. భీమా సంస్థల లెక్కల ప్రకారం ఈ వాహనాల సంఖ్యలో సగం శాతం వాహనాలకు కూడా ఇన్సూరెన్స్ లు లేదు. అంటే నకిలీ ఇన్సూరెన్స్ లు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

**-అధికారుల వైఫల్యం**

వాహనాల రిజిస్ట్రేషన్ లు, రిజిస్ట్రేషన్ల బదిలీల సమయంలో ఇన్సూరెన్సు, పొల్యూషన్ సర్టిఫికెట్లు తప్పనిసరి. ఈ నేపథ్యంలో నకిలీ ఇన్సూరెన్స్ లను ఆర్టిఏ అధికారులు ప్రోత్సహించకుండా ఉండి ఉంటే అరికట్టటం చాలా ఈజీ. నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించి ఆన్లైన్ వెరిఫికేషన్ చేస్తే తప్పనిసరిగా వాస్తవాలు బయట పడే అవకాశం ఉంది. ఆ దశలో చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఈ ఏడాది మే నెలలో తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్ లో నకిలీ ఇన్సూరెన్స్ పత్రాల తయారీ ముఠాని పోలీసులు అరెస్ట్ చేసాలు. వారిలో ఆర్టిఏ ఏజెంట్లు, పొల్యూషన్ ఏజెంట్లు ఉన్నారు.

# నరసరావుపేటలో ఆడుదాం ఆంధ్రా వేడుకలు






నరసరావుపేట,మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర వేడుకల్లో భాగంగా శుక్రవారం నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం నుండి ఎస్.ఎస్.ఎన్ కాలేజ్ వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మొత్తం ఐదు క్రీడా పోటీలలో ఈనెల 26 నుండి 47 రోజులపాటు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంత పెద్ద ఎత్తున వినోత్న రీతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ ఆడుదాం ఆంధ్రా మంచి ఆరోగ్యం శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లోనూ ఈ క్రీడల ద్వారా పేద ప్రజల్లో ఉన్న క్రీడా స్ఫూర్తిని రగిలించి ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ క్రీడలను నిర్వహించేందుకు పంచాయతీరాజ్ శాఖ, మున్సిపాలిటీలు, విద్యాశాఖ, స్పోర్ట్స్ అథారిటీస్ నాలుగు శాఖలను కలిపి సమన్వయం పరిచినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గురువారం ఉదయం పల్నాడు మున్సిపల్ కార్యాలయం నుంచి ఎస్ ఎస్ ఎన్ కాలేజీ వరకు వినూత్న తరహా క్రీడా సంబరాలతో ర్యాలీని నిర్వహించారు. ఆడుదాం ఆంధ్రా లో కల్చరల్ ప్రోగ్రామ్స్, మార్షల్ ఆర్ట్స్, స్పోర్ట్స్, కోలాటం, పిరమిడ్స్ వంటి వినూత్న తరహాలో మధ్య మధ్యలో జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ క్రీడాకారులతో, అనేక ప్రదర్శనలను చేయించారు. ఈనెల 26 నుండి 47 రోజులపాటు జరిగే ఈ వేడుకలను అత్యంత రమనీయంగా, కన్నుల పండుగలతో పెద్ద ఎత్తున ప్రజల్లో అవగాహన కల్పించారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభను వేలుకు తీసేందుకు, క్రీడలు ఎంతగానో దోహదం పడతాయని నరసరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఈ పోటీలకు మంచి ప్రచారం లభిస్తుందని, మేలైన క్రీడాకారులను తయారు చేయడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం ఏర్పడుతుందన్నారు.

# అంతర్ కళాశాలల ఖో-ఖో మహిళల పోటీలు




నరసరావుపేట,మేజర్‌న్యూస్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల మహిళల ఖో-ఖో టోర్నమెంట్ 2023-24 మరియు యూని వర్సిటీ టీమ్ ఎంపిక 2023-24 సంవత్సరానికి సంబంధించి మేదరమెట్ల అంజమ్మ మస్తాన్ రావు ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ క్రీడలు ముగింపు దశలో ఉన్నాయి. వారం క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కల్లం, కల్లం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ మోహన్ రెడ్డి, సిహెచ్ క్రాంతి ప్రిన్సిపల్ ట్రైనీ థాట్స్ ఒలంపియాడ్ స్కూల్ ఒలంపియాడ్ స్కూల్, నరస రావుపేట పాల్గొని విద్యార్థులకు తమ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజము అని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఎం గ్రూప్ ఆఫ్ కళాశాల చైర్మన్ మేదరమట్ల రామ శేషగిరిరావు , ఎం ఏ ఎం గ్రూప్ ఆఫ్ కళాశాల డైరెక్టర్ శ్రీమతి డి శ్రావ్య , ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రసాద్ రావు, ధనలక్ష్మి కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో జి సి అండ్ వై పి ఎన్ డిగ్రీ కాలేజ్ కనిగిరి , ద్వితీయ స్థానంలో కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ నరసరావుపేట నిలిచారు అని తెలి పారు. తర్వాత స్థానాల్లో ధనలక్ష్మి గ్రూప్ అఫ్ కళా శాల ముప్పాళ్ళ, ఆచార్య నాగార్జున యూని వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నిలిచారు అని తెలిపారు. ఈ పోటీలకి యూనివర్సి టీ తరపు న పరిశీలకులుగా సి హెచ్ వెంకట రావు, సెల క్షన్ కమిటీ మెంబర్స్ గా డాక్టర్ కే అరుణా సుజా త, ఈ ఆదిబాబు వ్యవహరించినట్టు తెలియ జేశారు.

## జర్నలిస్టుల పై దాడిలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

చిలకలూరిపేట,మేజర్‌న్యూస్: మాచర్ల సీనియర్ రిపోర్టర్, ఏపీడబ్ల్యూజే కోశాధికారి, ఆది విష్ణు పై దాడిని ప్రెస్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట యూనియన్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దనున్న బాబాసాహెబ్ అంబేద్కర్. బాబు జగజీవన్ రామ్ విగ్రహాల వద్ద నిరసన తెలియజేసారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్,మరియ స్పెషల్ ఆఫీసర్ జి.వసంత బాబుకు జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులకు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సెక్రెటరీ షేక్ దరియ వలి, యూనియన్ సభ్యులు చెవులహరి ,బండారు వీరయ్య, కె రమేష్, కొచ్చర్ల చందు, రావిపాటి రాజా, తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




నాదెండ్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థ ఏ ఎం జి ప్రాంగణంలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంజీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్ కంటి మహంతి మాట్లాడుతూ క్రీస్తు జననం సమస్త మానవాళి రక్షణ కోసమే అన్నారు . కష్టాల్లో ఉన్న వారిని ప్రేమించాలి అనే క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు. ఫార్ కార్నర్స్ అధినేత డాక్టర్ జెస్సియస్ బర్నాబాస్ మాట్లాడుతూ క్రీస్తు ప్రేమను ఎరిగినందునే డాక్టర్ జాన్ డేవిడ్ చిలకలూరిపేట ప్రాంతంలో ఏఎంజి తదితర సంస్థల ద్వారా లక్షలాదిమందికిసేవా కార్యక్రమాలు నిర్వహించారు అన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకులు కట్ చేశారు . విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగాలరించాయి ఈ సందర్భంగా పాస్టర్ డి ప్రభుదాస్ దైవ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంజీ బోర్డు సభ్యులు మోజస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## కన్న తండ్రి కష్టఫలం కుమారుడు ఎస్సైగా నిలిచాడు

**రమావత్ హనుమ నాయక్ కుమారుడు నవీన్ నాయక్**



విజయపురి సౌత్, మేజర్‌న్యూస్ : మాచర్ల మండలం లోని చింతల తండా గ్రామం చెందిన రామావత్ నవీన్ నాయక్ 25సం. తండ్రి హనుమాన్ నాయక్ మొదటి ప్రయత్నం లోనే ఎస్సై ఉద్యోగం సాధించాడు. నవీన్ నాయక్ మాట్లాడుతూ తన తండ్రి తమను పెంచుటకు ఎన్నో కష్టాలు పడారని తన తండ్రి లేకపోతే ఈరోజు నేను ఈ స్థాయిలో ఉండేవాడిని కాదని, తండ్రి కష్ట ఫలితమే తాను ఎస్సై ఉద్యోగం సాధించుటకు కారణం అన్నాడు. తండ్రి రామావత్ హనుమాన్ నాయక్ చింతల తండ్ర గ్రామంలో నివసిస్తూ తన జీవనోపాధిగా ఆటోను నడుపుతూ జీవనం సాగిస్తాడు తనక ముగ్గురు సంతానాన్ని పోషించాడు ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లవాడు ముగ్గురు పిల్లలు అయినా నిరాశ చెందక ముగ్గురు పిల్లల్లో ఒక అమ్మాయి ఎంబిబిఎస్ చదివి పీజీ కూడా చేస్తుంది. మరొక అమ్మాయి నర్స్ ఉద్యోగం చేస్తుంది. కుమారుడు నాగార్జునసాగర్ జెసి కాలేజీలో ఇంటర్ పూర్తి చేశాడు. అనంతరం బీటెక్ పూర్తిచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సై రిక్రూట్మెంట్ రాగానే మొదటి ప్రయత్నంలోనే ఎస్సై ఉద్యోగం సాధించాడు. తన కష్టఫలంగా పిల్లలు కూడా బాగా చదివారు అని హనుమానాయక్ ఆనందం వ్యక్తం చేశాడు నవీన్ నాయక్ ఎస్టీ రిజర్వేషన్లు జోన్ 3 లోనే మొదటి వ్యక్తిగా నిలిచాడు ఎస్టీ కేటగిరీలో మెయిన్స్ మార్కులు 210 కటాఫ్ గా ఉండగా తనకి 211 వచ్చి మొదటి వ్యక్తిగా నిలిచాడు ఈ సందర్భంగా తన తల్లిదండ్రులు అలాగే కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటివారు మట్టిలోని మాణిక్యాలు అని అనడంలో సందేహం లేదు.

## జూపూడిలో సెమీక్రిస్మస్ వేడుకల్లో నంబూరు వసంతకుమారి



పెదకూరపాడు, మేజర్‌న్యూస్ : అమరావతి మండలం జూపూడి గ్రామంలో జరిగిన సెమీ క్రిస్మస్, సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు సతీమణి శ్రీమతి నంబూరు వసంతకుమారి పాల్గొన్నారు. సెమీక్రిస్మస్, సీఎం శ్రీ వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. శ్రీమతి నంబూరు వసంతకుమారి మాట్లాడుతూ..ఆకాశమంత సహనం ప్రతి మనిషిలోనూ కూడా అలవాటు చేసుకోవడం, అవధులు లేని త్యాగం, మరీ ముఖ్యంగా శత్రువుల పట్ల కూడా క్షమాగుణం... ఇవన్నీ కష్టమైన విషయాలు అయినప్పటికీ ఆ ప్రతి విషయాన్ని మనం ఎప్పుడు గ్రహిస్తామో, ఎప్పుడైతే వాటిని మనసారా పాటించాలని తాపత్రయపడతామో... అప్పుడు మనం కూడా దేవుడు నచ్చిన బిడ్డలుగా ఉంటామన్నారు. క్రీస్తు చూపించిన మార్గంలో నడుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. అలాంటి నాయకుడ్ని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## మళ్ళీ వస్తుంది తస్మాత్ జాగ్రత్త

**విజ్రాంభిస్తున్న కరోనా ◆ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరుతున్న అధికారులు**

కారంపూడి, మేజర్‌న్యూస్: కరోనా మహమ్మారి దేశంలో మళ్ళీ విజ్రాంభిస్తుందని ఈ నేపథ్యంలో మళ్ళీ ప్రజలు జాగ్రత్త వహించాలని వైద్యశాఖ అధికారులు కోరుతున్నారు. ఇంట్లో నుండి బయటకి వెళ్ళటప్పుడు ప్రతిఒక్కరూ మాస్క్ ధరించాలని చేతులను పరిశుభ్రంగా ఉంచుకోని శానిటైజర్ ఉపయోగించుకోవాలని వారు ప్రజలను కోరారు. తుమ్ము, దగ్గు వచ్చే సమయంలో తప్పనిసరిగా అడ్డంగా గుడ్డను పెట్టుకోవాలని వారు సూచించారు. ఎవరికైనా జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నట్లు అయితే వెంటనే వైద్యుని వద్దకు వెళ్లి పరీక్షలు చేపించుకోవాలని ప్రభుత్వ వైద్యశాలలో కూడా కోవిడ్ పరీక్షలు చేయటం జరుగుతుందని వైద్య అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి కరోనా సోకకుండా తగు జాగ్రత్తలు పాటించాలని అలాగే గృహ యజమానులు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని పారిశుధ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు సూచించారు. ఎవరికైనా కరోనా లక్షణాలు ఉన్నట్లు అయితే సంబంధిత ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించి చికిత్స చేపించుకోవచ్చని వైద్యశాఖ అధికారులు కోరారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రటరీగా నందిని



పెదకూరపాడు మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీగా అమరావతి మండలం లేమల్లె గ్రామానికి చెందిన నందిని బంధం రావూరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరులోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కి పుష్పగుంచ్ఛ ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీమతి నంబూరు వసంతకుమారిని మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీగా పదో రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నం తిని మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర పదవిని ఇచ్చినందుకు వైకాపా పార్టీ అభివృద్ధికి చాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు.

## ఈ నెల 27న గ్రూప్ 2 పై అవగాహన సదస్సు



మాచర్ల,మేజర్ న్యూస్: స్థానిక యుటిఎఫ్ జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 27న పట్టణం లోని బిఎస్ఆర్ కళ్యాణ మండపంలో సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు ఏపి ప్రభుత్వం నిర్వహించే గ్రూప్ 2పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాసరాజు, కె కేశవరెడ్డిలు తెలిపారు. గ్రూప్ ఏపై ప్రధాన వక్తగా ఎం.ఎల్.సి. కె. ఎస్. లక్ష్మణరావు పాల్గోని పరీక్షా విధానం గురించి, సిలబస్ గురించి అవగాహన కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి, జిల్లా యుటిఎఫ్ నాయకులు ఎ నాసర్రెడ్డి, అయేషానుల్తానా, జెవికెఎస్ ప్రసాదరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంతాలలో గ్రూప్2 పోటి పరీక్షలకు పోటి పడే నిరుద్యోగులు ఈ సమావేశానికి హాజరై అవగాహన ఏర్పర్చుకోవాలన్నారు. సదస్సుకు హాజరైన వారికి 120 పేజీల స్టడీ మెటిరియల్ ఉచితంగా అందజేయనున్నట్లు వారు తెలిపారు.

# అంగన్వాడీల సమ్మె ఉధృతం

- వెనక్కి తగ్గేది లేదంటున్న కార్మిక సంఘాలు
- సమ్మె విరమించాలంటున్న ప్రభుత్వం
- నరసరావుపేటలో రాస్తారోకో





నరసరావుపేట మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమ్మె ఉధృతం అవుతుంది. కార్మిక సంఘాలు ప్రభుత్వంతో పలుదపాలుగా జరిపిన చర్చలు విఫలమయ్యాయి. 11 రోజులుగా కార్మిక సంఘాలు జరుగుతున్న సమ్మె కొనసాగింపుగా నేడు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. నరసరావుపేట పట్టణంలో అంగన్వాడి టీచర్స్. హెల్పర్స్. వామపక్షాలనేతలు పెద్దఎత్తున ఆర్డిఓ ఆఫీస్ నుండి గడియారస్తంభం వరకు ర్యాలీ నిర్వహించారు. గడియారం స్తంభం సెంటర్లో రాస్తారోకో చేశారు. రాస్తారోకో వల్ల గంట సమయం ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ఉమ్మడి కమ్యూనిస్టు సంఘాలు నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పాల్గొని మద్దతు తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీ టీచర్స్ వామపక్షాల నేతలు మాట్లాడుతూ సమస్యలు నెరవేరేంతవరకు సమ్మె విరమించే ప్రసక్తే లేదని, ప్రభుత్వం తన మొండి వైఖరి విడనాడాలని, ఇప్పటికైనా తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. ప్రభుత్వం తమ ప్రధాన డిమాండ్లను పక్కనపెట్టి మోసపూరిత వాగ్దానాలు చేస్తుందని నాయకులు అంటున్నారు. ఇరువురి వాదనలను ఒకసారి పరిశీలిద్దాం.

**కార్మికుల డిమాండ్**

తెలంగాణ రాష్ట్రం కంటే కనీసం వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం ఇస్తామని చెప్పిన సీఎం జగన్.. హామీ ఇంకా నెరవేర్చలేదని అంగన్వాడీ వర్కర్లు, మినీ వర్కర్లు, హెల్పర్లు ఏపీలో సమ్మె చేస్తున్నారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయి. అయినా కూడా గత నాలుగేళ్లుగా జీతాలు పెంచలేదని, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చినట్లు డీఏ కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, తమ డిమాండ్ల పరిష్కారం అయ్యే వరకు సమ్మె విరమించేది లేదని అంగన్వాడీలు తెగేసి చెబుతున్నారు.కనీస వేతనం 26,000 ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, గ్రాట్యూటి ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వం ఏమంటుందంటే..**

దీనిపై స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ స్పందించింది. "అంగన్వాడీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగానే ఉందని అన్నారు. సమ్మె విరమించి విధులకు హాజరు కావాలని అన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత ఇచ్చే మొత్తాన్ని లక్షకు పెంచామని అలాగే రిటైర్‌మెంట్ వయసును కూడా 60 నుంచి 62 ఏళ్లకు పెంచామని. గతంలో తెలంగాణకు సమానంగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసిన వెంటనే వేతనాలను రూ.11,500కు పెంచామని అలాగే పదోన్నతి వయసును కూడా పెంచామని అన్నారు.

ఈ సమ్మె కారణంగా బాలింతలు, గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారు. అర్హతను బట్టి అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నాము కాబట్టి అంగన్వాడీలకు గౌరవ వేతనం పెంచేందుకు ఇది సరైన సమయం కాదు." అని మంత్రి ఉషశ్రీ చరణ్ అంగన్వాడీలకు క్లారిటీ ఇచ్చారు.

**వేతనం రూ.26,000 ఇవ్వాల్సిందే..**

అంగన్వాడీల ప్రధాన డిమాండు రూ. 26 వేల వేతనం ఇవ్వకుండా సమ్మెను విరమించమంటే వినే పరిస్థితుల్లో కార్మిక సంఘాలు లేవు. అంగనవాడీలు కోరికలు పరిష్కరించాలంటే రూ. 300 కోట్లకు మించి ఖర్చు అయ్యే పరిస్థితి లేదని కార్మిక సంఘాలు అంటున్నాయి. వైజాగ్ ఋషికొండపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నివాసం కోసం ఖర్చు పెడుతున్న రూ.400 కోట్లు కంటే మించని బడ్జెట్ కేటాయిస్తే దాదాపు కోటి మంది కళ్ళల్లో ఆనందం కలుగుతుందని నాయకులు అంటున్నారు. దీనిపై ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేయాల్సిన అవసరం ఉంది

## చీకటిలో ఉండేవారిని వెలుగులోకి నడిపించిన దేవుడు ఏసుక్రీస్తు: ఎమ్మెల్యే



పెదకూరపాడు మేజర్‌న్యూస్: కోపం, ద్వేషంతో చీకట్లో ఉండే వారిని ప్రేమ, క్షమాగుణంతో వెలుగులు నడిపించే నిజమైన దేవుడు ఏసుక్రీస్తు అని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పెద కూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నంబూరు శంకర రావు పాల్గొన్నారు. ఆయన మాట్లా డుతూ మనిషి మనిషికి సహకరిం చుకోవడం, అలాగే భక్తితో ఉండడం ఇవన్నీ ప్రభువు సూచించిన మార్గాలే అన్నారు. యేసుప్రభు సర్వమానవాళి శాంతి సహనంతో మెలుగుతూ, మానవత్వాన్ని చాటి చెప్పాలని ప్రపంచానికి సూచించారన్నారు.

## జర్నలిస్టుల పై దాడిలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మాచర్ల సీనియర్ రిపోర్టర్, ఏపీడబ్ల్యూజే కోశాధికారి, ఆది విష్ణు పై దాడిని ప్రెస్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట యూనియన్ అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్దనున్న బాబాసాహెబ్ అంబేద్కర్. బాబు జగజీవన్ రామ్ విగ్రహాల వద్ద నిరసన తెలియజేసారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్,మరియ స్పెషల్ ఆఫీసర్ జి.వసంత బాబుకు జర్నలిస్టులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులకు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సెక్రెటరీ షేక్ దరియ వలి, యూనియన్ సభ్యులు చెవులహరి ,బండారు వీరయ్య, కె రమేష్, కొచ్చర్ల చందు, రావిపాటి రాజా, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద స్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



పిడుగురాళ్ల , మేజర్‌న్యూస్, డిసెంబర్ 22: ప్రపంచ గణిత శాస్త్రవేత్త, మేధావి శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు డిసెంబర్ 22 వ తేదీనీ జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటారు. దీనిలో భాగంగా పిడుగురాళ్ళ పట్టణంలోని వివేకానంద స్కూల్‌లో శుక్రవారం ఉదయం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో శాస్త్రవేత్త రానునుజం చిత్రపటానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా రామానుజన్ మాథ్స్ ఒలంపియాడ్, ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్, ఏఐఎంఈడి అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్మెంట్ ఆఫ్ మాథ్స్ ఎడ్యుకేషన్ నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో రాష్ట్ర, జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందింఛారు. ఈ సందర్భంగా ఆర్యభట్ట, భాస్కరాచార్య, మహావీరాచార్య, వరాహమిహిరుడు, గణిత బ్రహ్మ డాక్టర్ లక్కోజు సంజీవరాయ శర్మ, హ్యూమన్ కంప్యూటర్ శకుంతలా దేవి,మేధా తిథి వంటి పలువురు గణిత శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు, వారు సాధించిన విజయాలు, ప్రధానమైన అంశాలను తెలియచేశారు. అలాగే రామానుజన్‌సంఖ్య అయినటువంటి 1729 యొక్క ప్రాధాన్యత తోపాటు ఆయన కనిపెట్టిన కొన్ని సూత్రాలను ఉపయోగించుకొని వైద్య రంగంలో క్యాన్సర్ వ్యాధి నివారించడంలో ఉపయోగించడం వంటి పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాటశాల డైరెక్టర్ రామకృష్ణ, నరసింహామూర్తి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



కారంపూడి, మేజర్‌న్యూస్: ఆడుదాం ఆంధ్ర ఇది మన అందరి ఆట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కారంపూడి మండల ప్రత్యేక అధికారి డ్రామా పీడీ జోసెఫ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యక్రమంపై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్లు అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

# వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

నరసరావుపేట, మేజర్‌న్యూస్: వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు డగ్స్, ఫుడ్, డిజిటల్ సేవలపై బహుమతుల అందించారు. పల్నాడు జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ (డీఎస్ఓ) జాతీయ వినియోగదారుల సమావేశం వారు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు.సమావేశంలో పాల్గొన్న డ్రగ్ కంట్రోలర్, ఆహార తనిఖీ కేంద్రం నిర్వాహకులు డిజిటల్ లావాదేవీల నిర్వాహకులు ప్రజలకు ఉపయోగించే మందులు, తినుబండారాలు, డిజిటల్ సేవల గురించి తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను వివరించారు. ఒకవేళ మోసానికి గురైతే సంప్రదించాల్సిన వివరాలను వారు వెల్లడించారు. షాపుల్లో ఉండాల్సిన బోర్డులను ఎలా పెట్టాలో చెప్పారు. దీనిపై విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా జిల్లా పౌర సరఫరాలు శాఖ తరపున పెద్ద ఎత్తున విద్యార్థులకు అవగాహన కల్పించి, పరీక్షలు పెట్టారు, విజేతలకు బహుమతులు మెమొంటో లను అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ పద్మశ్రీ, విద్యాశాఖ అధికారి శామ్యూల్, డ్రగ్ అండ్ కంట్రోల్ అధికారిని, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ అధికారి, తూనికలు, కొలతల శాఖ అధికారి, డిజిటల్ లావాదేవీల నిర్వహణ శాఖ అధికారి, జిల్లా వినియోగదారుల ఫోరం శాఖ, ఉపాధ్యా యులు, విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. బివినియోగదారుల రక్షణ చట్టం గురించి భారతదేశంలో 1986 డిసెంబర్ 24న అమల్లోకి వచ్చింది. ఆ రోజు నుంచి ఏటా డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. సాంకేతికత పెరగడంతో డిజిటల్ లావాదేవీలు, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్లు, టెలిమార్కెటింగ్ తదితరాలు అందుబాటులోకి వచ్చాయి. దీంతో వినియోగదారుల కోసం కేంద్ర ప్రభుత్వం పాత చట్టం స్థానంలో 2019లో కొత్త రక్షణ చట్టం రూపొందించింది.2020 జులై 20 నుంచి ఇది దేశమంతటా అమల్లోకి వచ్చింది.'విని యోగదారు డా



మేలుకో' అనే నినాదంతో వినియోగదారుల వ్యవహారాలు ఆహారం, ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వినియోగదా రుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహించింది.ఈ కొత్త చట్టంలో ఈ కామర్స్ నిబంధనలు తీసుకురావడంతో అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థలకు కూడా ఇది వర్తించనుంది.

**నేరుగా ఫిర్యాదు**

లాయర్ అవసరం లేకుండా వినియోగదారుడు నేరుగా ఫిర్యాదు చేస్తున్న సౌకర్యం ఉంది. జిల్లా స్థాయిలో కంజ్యూమర్ ప్రొటెక్షన్ కమిషన్ ఉంటుంది. వస్తు సేవల్లో లోపాలు జరిగితే ఈ కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.న్యాయవాది సాయం లేకుండా నేరుగా ఫిర్యాదు చేయవచ్చు.రూ.5 లక్షలు విలువైన వస్తుసేవల వరకు సంబంధించిన కేసులలో ఎలాంటి కోర్టు ఫీజు చెల్లించనక్కర్లేదు.చట్ట ప్రకారం కేసు నమోదైన 120 రోజుల్లోపు తీర్పులు వెలువరిస్తారు. జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పుపై అసంతృప్తి ఉంటే రాష్ట్ర కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.దేశంలో ఎక్కడ వస్తువు కొన్నా, ఎక్కడ సేవా లోపం ఉన్నా ఆ వినియోగదారుడు నివసించే లేదా ఉద్యోగం చేసే జిల్లా కమిషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు.రూ. 50 లక్షలు విలువైన వస్తుసేవలకు సంబంధించిన కేసుల వరకు జిల్లా స్థాయిలో విచారిస్తారు. రూ. 50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు విలువజేసే కేసులను రాష్ట్ర కమిషన్‌లో విచారిస్తారు.

రూ. 2 కోట్ల విలువ కన్నా పైన ఉంటే జాతీయ వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించాలి.బాధితులు ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేసుకునేందుకు ఈ-దాఖిల్ ( https://edaakhil.nic.in) అనే వెబ్‌సైట్/యాప్ అందుబాటులో ఉంది.నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ ( ఎన్‌సీహెచ్) మొబైల్ యాప్‌లో కూడా బాధితులు ఫిర్యాదు చేయవ చ్చు. 1915, 1800114000 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేసి సమస్య చెబితే వారు జిల్లా స్థాయి కమిషన్‌కు తెలియ జేస్తారు. వస్తువు కొనేటపుడు బిల్లు, రశీదు, ఆన్‌లైన్ పేమెంట్ చేసిన తర్వాత ఇన్‌వాయి స్‌లను, ఐడీలను భద్రపరుచుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే ఫిర్యాదు సమయంలో వాటిని సమర్పించాల్సి ఉంటుంది. వినియోగ దారుల కమిషన్ పరిధిలోకి ప్రభుత్వ శాఖలు కూడా వస్తాయి.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణంలోని ప్రగతి సి బి ఎస్ ఈ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా ప్రగతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ మక్కెన అచ్చయ్య, ప్రగతి విద్యా సంస్థల కరస్పాండెంట్ మక్కెన పద్మజ హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మక్కెన అచ్చయ్య మాట్లాడుతూ... ప్రతి ప్రాణి పట్ల ప్రేమ, దయా, కరుణ కలిగి ఉండాలని, ఇవన్నీ ఉన్నవాళ్లే మానవ జన్మకు పరిపూర్ణత చేకూరుస్తారని అన్నారు. చదువు ఒక్కటే జీవితాన్ని ఇస్తుందని, శత్రువుల పట్ల కూడా ప్రేమ కలిగి ఉండాలని, తల్లిదండ్రులను పూజించాలని అన్నారు. మనం చేసే మంచి పనులు మంచి పేరు ప్రఖ్యాతలను తెచ్చి పెడతాయని వివరించారు. ఎం వెంకటేశ్వర్లు, స్వప్న, కవిత, జయశ్రీ, శృతి, అనురాధ, బ్యుల, చందన, జాలి రచల్, విక్టోరియా ల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను కనులు పండుగ నిర్వహించారు. కొందరు విద్యార్థినీ విద్యార్థులు శాంతా క్లాజ్, దేవదూతల వేషధారణలతో ఆకర్షించారు. శాంతా క్లాజ్ విద్యార్థులకు బహుమతులను, మిఠాయిలను పంచిపెట్టారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఆదం షఫీ, సలీం, శ్రీకాంత్, శ్రీలత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ...**



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణిత ఉపాధ్యాయులను సత్కరించారు.అనంతరం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అదేవిధంగా ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలకు పాస్టర్ బిషప్ చాట్ల ఐజక్ రాజు పాల్గొని, విద్యార్థులకు క్రీస్తు జననం గురించి వివరించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారుల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించిన దైవజనులు

పెద్దకూరపాడు, మేజర్‌న్యూస్: అచ్చంపేట మండలం మాదిపాడు పంచాయతీలోని గింజుపల్లి గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ ఆర్థిక సహాయ సహకారాలతో గొల్గోత మినిస్ట్రీస్ స్టేట్ నాయకులు డా!! రెవ! బి జాన్ వెస్లీ గారి అధ్యక్షాతన ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. అచ్చంపేట క్రోసూరు బెల్లంకొండ మండలాల్లోని 130 మంది పాస్టర్ల ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనేకమంది పాస్టర్లు క్రీస్తు గురించి సందేశం ఇచ్చినారు. కన్యక మరియ గర్భాన పుట్టిన ఏసుక్రీస్తు మహోన్నతునిగా సర్వలోకానికి సర్వశక్తిమంతుడిగా అతి పరిశుద్ధుడిగా లోక రక్షకుడిగా జన్మించాడని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం



ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి బత్తుల శ్రీనివాసరావు మండల తెలుగు యువత అధ్యక్షులు పోన్నే కంతి రవి బత్తుల వెంకట్రావు గ్రామ కమిటీ అధ్యక్షురాలు ఎర్రగుంట్ల వెంకట్రావుమ్మ మాజీ సర్పంచ్ వల్లభనేని వెంకటేశ్వరరావు వెనుగండ్లకోటయ్యా ఎడ్లపల్లి బుచ్చిబాబు రేపూడి తామస్ చిలక విజయ పాల్ కొనగాని సత్యనారాయణ అచ్చంపేట క్రోసూరు బెల్లంకొండ మండలాల్ల అధ్యక్షులు గుడేటి యెహోషువ చిలక కృష్ణారావు ఏసు బాల కొమ్మవరపు దెబ్బయ్య నీలగిరి రామరాజు వెంకయ్య పాతూరు డానియల్ అబ్రహం ఆదాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుంది: లలిత బాబు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: ప్లాస్టిక్ వ్యర్థాల వలన పర్యవరణానికి ముప్పు వాటిల్లుతుందని,భావితరాల భవిష్యత్తు కోసం ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని లైన్స్ క్లబ్ ప్రతినిధి కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ దీవి లలిత బాబు అన్నారు. పెదకూరపాడులో పర్యావరణ్ నెట్వర్క్ సౌజన్యంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నియంత్రణ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాకతీయ కళాశాల ప్రిన్సిపల్ ఈ.అశోక్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన పర్యావరణానికి ఎంతో ముప్పు వాటిల్లుతుందన్నారు. జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు మాట్లాడుతూ మనిషి యొక్క రోజు వారి కార్యకలాపాలలో ప్లాస్టిక్ సంచులకు ప్రత్యానమయంగా గుడ్డ సంచులు,జ్యూట్ బ్యాగులు, జనపనార సంచులు, కాగితపు సంచులు, వంటివి వాడాలని అన్నారు.ఈకార్యక్రమంలో జనచైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి




సాంబశివరావు తదితరులు మాట్లాడారు. అనంతరం ప్లాస్టిక్ పై అవగాహన కల్పిస్తూ గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ

దుర్గి, మేజర్‌న్యూస్: శ్రీ రామ కృష్ణ సేవా సమితి మాచర్ల వారి ఆధ్వర్యంలో శుక్రవారం దుర్గి ఎ.పి మోడల్ స్కూల్ లో 10వ తరగతి విద్యార్దులకు పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన మోడల్ స్టడీ పుస్తకాలను ఉచితంగా అందచేసినట్లు శ్రీ రామకృష్ణా సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 10వ తరగతి స్టడీ మెటీరియల్ ను పల్నాడుకు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి ఉచితంగా అందజేసినట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ స్టడీ మెటీరియల్ విద్యార్ధిని విద్యార్ధులకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ఈ యస్.యస్.సి స్టడీ మెటీరియల్ను మాచర్ల నియోజకవర్గంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూరిభా బాలికల పాఠశాలలు మరియు సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో ఉచితంగా అందజేయునట్లు తెలిపారు. కావున ఈ అవకాశాన్ని విద్యార్థులందరు ఉపయోగించుకొని మీరు కూడా భవిష్యత్తులో భావిభారత పౌరులుగా ఎదిగి ఇలాంటి సేవా కార్యక్రమాలకు నాంది పలకాలని



గోవిందరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ బాలస్వామి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు మహేష్ రెడ్డి, రవి, రిటైర్డ్ హెడ్ మాస్టర్ ముత్యాల పాపిరెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





వినుకొండ మేజర్ న్యూస్: పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులో గల వై కన్వర్షన్ ఫంక్షన్ హాల్ లో టిడిపి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు మాజీ మంత్రివర్యులు వర్ల రామయ్య, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎంఎస్ రాజు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, ఆయన సతీమణి శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి తదితరులు పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మళ్లీ ఆంధ్ర రాష్ట్రానికి మంచి జరిగేలా చంద్రబాబు నాయుడును దేవుడు అనుగ్రహించేలా క్రైస్తవ పెద్దలు దీవెనలు అందజేశారు. టిడిపి నేతలు మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో తాము పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. పీడిత ప్రజలకు అండగా నిలిచి, తన జీవితాన్ని త్యాగం చేయటంతో పాటు మానవాళికి గొప్ప సందేశం ఇచ్చిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ గొప్ప కృషి చేసిందని అన్నారు. బైబిల్లో శత్రువుని కూడా ప్రేమించమని చెబుతుందని తెలిపారు.
వినుకొండ పట్నంలోని తిమ్మాయపాలెం రోడ్ లో గల వై కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో దైవజనులు మరియు నాయకులు ముఖ్య అతిథులుగా రోషన్ కుమార్ పాస్టర్, కొత్త డేవిడ్ ఫాదర్, ఆమోస్ శామ్యూల్ బాబు,ఏ బుజ్జి బాబు, అన్ని మండల పట్టణ యూనియన్ పాస్టర్లు అలాగే నియోజవర్గ టిడిపి పరిసలకు మానుకొండ శివప్రసాదరావు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు లగడపాటి వెంకట్రావు, దాసరి కోటేశ్వరరావు జరపాల గోవింద నాయక్, వంకాయలపాటి పేరయ్య, అమృతపూడి కోటయ్య ,పాలెపోగు బాల గురవయ్య, ఎస్సీ సెల్ కమిటీ నాయకులు క్రిస్టియన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు సంఘీభావం తెలిపిన శివశక్తి లీలాంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి



వినుకొండ మేజర్ న్యూస్: పట్టణంలోని సురేష్ మహల్ వద్ద జరుగుతున్న అంగన్వాడీల సమ్మె శిబిరం వద్దకు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలాంజన ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి గోనుగుంట్ల లీలావతి హాజరై సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ టిడిపి జనసేన సంయుక్తంగా త్వరలో అధికారంలోకి వస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి జీవీ ఆంజనేయులు గారు అంగన్వాడీల సమస్యలు తీసుకువెళ్లి పరిష్కారానికి మాట్లాడి కృషి చేస్తారని వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలను విస్మరించిందని ఏద్దవా చేశారు.
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయిబ్ ఖాన్,పీవీ సురేష్ బాబు, మన్యం ఆదిలక్ష్మి, దూల నాగార్జున పలువురు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం



వినుకొండ మేజర్ న్యూస్ : స్థానిక నరసరావుపేట రోడ్డు లోని విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. కీర్తిశేషులు వెంకటేశ్వర రెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది చెన్నకేశవరెడ్డి ప్రారంభించి ప్రతి సంవత్సరం వెంకటేశ్వర రెడ్డి జ్ఞాపకార్థం ఇటువంటి కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వై.వి. సుబ్బయ్యశర్మ, సిహెచ్. సుబ్బారావు, జి.నాగేంద్రుడు, కే.కృష్ణమూర్తి, ఎంవి శర్మ,ఎస్. ఎస్.ఎం.శాస్త్రి, హనుమంతరావు, ఏ.రామలింగేశ్వరరావు, అవ్వారు కోటేశ్వరరావు, ఆది రాములు, రామాంజనేయులు, టి. శేషయ్య, కోటయ్య, రాఘవయ్య, శేఖర్ రావు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పుట్టినరోజు మన రాష్ట్రా ప్రజలకి పండుగ రోజు: మల్లెల రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్: జగనన్న పుట్టినరోజు మన రాష్ట్ర ప్రజల పండుగ రోజుఅని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. రాజేష్ నాయుడు ఆధ్వర్యంలోనరసరావుపేట రోడ్డులో గల పాత పశువుల సంత ప్రక్కన గోల్కొండ గార్డెన్స్ సమీపంలో సెమీ క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా, కోలాహలంగా నిర్వహించారు. ముందుగా పేద ప్రజల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా రాజేష్ నాయుడు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కేక్ కటింగ్ చేశారు. అనంతరం రాజేష్ నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి నా మీద నమ్మకంతో నియోజకవర్గ సమన్వయకర్తగా కేటాయించారు. ఒకకాపు నాయకుడైన నన్ను నాఎస్సీ, నా ఎస్టి, నా బిసి, నా మైనార్టీ ప్రజలంతా గుండెల్లో పెట్టుకున్నారన్నారు. జగనన్న నాపై ఉంచిన నమ్మకాన్ని నేను నిలబెట్టుకుంటానని పేద ప్రజల కోసం అడుగడుగునా పనిచేస్తూ జగనన్న ప్రభుత్వాన్ని మరల తీసుకు వస్తామని చిలకలూరిపేట గడ్డపై వైసీపీ జెండా రెపరెపలాడే విధంగా పనిచేస్తానని ధీమా వ్యక్తం చేశారు. నేడు జగనన్న సుపరిపాలనలో రాష్ట్ర ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు.

### ప్రత్తిపాటి పాలనలో హత్య రాజకీయాలు:

చంద్రబాబు హయాంలో రాష్ట్రమంతా అతలాకుతలం చేశారని అందులో భాగంగా చిలకలూరిపేట నియోజక వర్గంలో మంత్రిగా ఉన్న ప్రత్తిపాటి పుల్లారావు హత్య రాజకీయాలకు కేరాఫ్‌గా మార్చారని ప్రత్తిపాటి పై రాజేష్ నాయుడు మండిపడ్డారు. ప్రత్తిపాటి హయాంలో చిలకలూరిపేట నియోజకవర్గాన్ని అక్రమాలకు, అవినీతికి, హత్యలకు, కుంభకోణాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో నీచ రాజకీయాలు చేసిన చరిత్ర ప్రత్తిపాటికే దక్కు తుందని రాజేష్ నాయుడు తెలిపారు. కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ పాస్టర్లు, ఎస్సీ నాయ కులు, రాజేష్ నాయుడు అభిమానులు వేలాదిమంది తరలివచ్చారు.

## విద్యుత్ చార్జీలు పెంపునకు నిరసన



వినుకొండ మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశాలు జిల్లా బిజెపిఅధ్యక్షులు అలోకం సుధాకర్‌బాబు సూచన మేరకు వినుకొండ నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ యార్లగడ్డ లెనిన్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం విపరీతంగా విద్యుత్ చార్జీలు పెంచినందుకు నిరసనగా ఉదయం 10:30 గంటలకు పల్నాడు రోడ్డులోని సబ్ స్టేషన్ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు ఈ ధర్నా లో విద్యుత్ చార్జీలు వెంటనేతగ్గించాలని సీఎం డౌన్ డౌన్ అని పెద్దపెట్టన నినాదాలు చేశారు అనంతరం విద్యుత్ తగ్గించాలని మా నిరసన ప్రభుత్వం తెలియజేయాలని పట్టణ ఏడి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి పల్నాడు జిల్లా జనరల్ సెక్రెటరీ మేడం రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం లోకిరాకముందు విద్యుత్ ఛార్జీల పెంచనని పేదలకు అండగా ఉంటానని చెప్పినటువంటి ముఖ్యమంత్రి అధికారంలోకివచ్చిన తర్వాత చిన్న పెద్ద తేడా లేకుండా పెంచినవిద్యుత్ ఛార్జీలతో ప్రజల మీద భారం మోపారు అని అన్నారు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ యార్లగడ్డ లెనిన్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పలుమార్లు విద్యుత్ చార్జీలు పెంచిందని కేంద్రం విద్యుత్ రంగానికి రాష్ట్రానికి కరెంటు కొనుగోలుకి వేల కోట్ల రూపాయలు ఇస్తుందని వాటిని కూడా వ్యాపారంగా మార్చారని అన్నారు. నియోజకవర్గ కో కన్వీనర్ అప్పారావు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ ధరలను వెంటనే తగ్గించాలని లేకపోతే ప్రజలు రేపు రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని అన్నారు బిజెపి జిల్లా కార్యదర్శి గొడవర్తి సుజాత మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాలు అని చెప్పి ప్రజలను మోసం చేస్తుందని పెంచిన కరెంటు చార్జర్ వల్ల పేదలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.

## జర్నలిస్టులపై దాడులను పునరావృతం కాకుండా ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: మాచర్ల ఆంధ్రజ్యోతి జర్నలిస్టు ఆది విష్ణు పై జరిగిన దాడిని ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు చిలకలూరిపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఏపీయూడబ్ల్యూజె రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు పుల్లగూర భక్తవత్సల రావు పాల్గొన్నారు. ముందుగా చిలకలూరిపేటలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి డిప్యూటీ తహశీల్దార్ రవి కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులపై జరుగుతున్న దోషులపై చర్యలు తీసుకునే విధంగా, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని, హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో చిలకలూరిపేట ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అన్నలదాసు శేషగిరిరావు, షేక్ అబ్దుల్ సత్తార్, బ్రహ్మానందం, కళ్యాణ్, విజయ్, దాసు, దార్లబుజ్జిబాబు, శ్రీను, నారాయణస్వామి, ధూళిపాళ్ళ, శ్రీనివాసరావు, ఎలక్ట్రానిక్ మీడియా తరపున, ధూళిపాళ్ల శ్రీకాంత్, ఆలపాటి ఆంజనేయులు, ఫక్రుద్దీన్ సత్యనారాయణ, మల్లాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన విజయ సంకల్పం



కారంపూడి, మేజర్‌న్యూస్: ఎస్సీ కాలనీకి చెందిన వంగవరపు ప్రదీప్ ఎస్సై ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు బీటెక్ పూర్తి చేసి 2019 నోటిఫికేషన్‌లో ఫైర్ కానిస్టేబుల్ గా ఎంపికయి ట్రైనింగ్ పూర్తి చేసి విధులు నిర్వహించారు. ఎస్సై పోస్ట్ కొరకు కాకినాడలోని శ్యామ్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొంది ఎస్సై రాత పరీక్షలో జోన్ 3 పరిధిలో 224 మార్కులు సాధించి సివిల్ ఎస్సైగా ఎంపిక అయ్యారు. తండ్రి శ్యాంప్రసాద్ ఫెర్టిలైజర్ షాపు తల్లి ప్రభావతి డిఆర్డిఏ వెలుగు ప్రాజెక్టులు సీసీగా పనిచేయుచున్నారు.

## నూతన పాత కలప దుకాణమును ప్రారంభించిన జాన్ సైదా



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఓల్డ్ బార్ నగర్ ప్రముఖ పాత కలప వ్యాపారస్తుడు బెల్లంకొండ సలాం నూతన పాత కలప దుఖాణము ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ పాత కలప దుఖాణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్ సైదా హాజరయ్యారు.

తదనంతరం జాన్ సైదా నూతన దుకాణం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ వీరి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలతో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జాన్ సైదా అభిమానులు వున్నారు.

## మాచవరం మండల ఎస్టీయు అధ్యక్షుడుగా వెంకటేశ్వర్లు

### -నూతన కార్యవర్గం ఎన్నిక

మాచవరం,మేజర్‌న్యూస్: మాచవరం మండల రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్.టి.యు) నూతన అధ్యక్షుడిగా శ్రీ కూరాకుల వెంకటేశ్వర్లు (ఎం.పి. పి.ఎస్ - మెయిన్, పిన్నెల్లి) ప్రధాన కార్యదర్శిగా కాంద్రగుంట రాంబాబు (ఎం.పి.పి.యస్ - మెయిన్, మాచవరం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఎస్టియు మండల సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఆర్థిక కార్యదర్శిగా శృద్దూరి భీమారావు (జడ్.పి.హెచ్.ఎస్- మోర్జంపాడు) ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలములోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్టీయూ ఎన్నో సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేస్తుందన్నారు.నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తాము మరింత అంకిత భావంతో పనిచేస్తామని తెలిపారు.తమను ఎన్నుకున్న నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఎస్టీయూ సీనియర్ నాయకులు బి.సత్యనారాయణరాజు, జిల్లా కౌన్సిలర్స్ ఎం.వి. రామిరెడ్డి, కావాటి కోటేశ్వరరావు, దానం వెంకటకృష్ణ, బుర్రి శ్రీనివాసరావు, జెల్డి విజయ ప్రసాద్, షేక్ పెంటుబుడే సాహెబ్, ఎ. అరుణ్ కుమార్, పి.విజయకుమార్ పాల్గొన్నారు.

## యువగళం సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు

కారంపూడి, మేజర్‌న్యూస్: యువగళం- నవశకం సభ విజయవంతం పట్ల పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పంలో తొలి అడుగువేసప్పటి నుండి..పాదయాత్ర ముగింపు రోజు వరకు తనను తాను చెక్కుకుంటూ స్వీయ శిల్పిలా ఎడిగిన తీరు అభినందనీయం అన్నారు.226 రోజులు, 3,132 కి.మీలు పాదయాత్ర చారిత్రాత్మకం అన్నారు.ఒక్క అడుగుతో మొదలైన పాదయాత్ర ప్రజల గొంతుకై, బలహీన వర్గాల గళమై సాగిన తీరు అజరామరం అన్నారు.

## సత్యసాయి విద్యా విహార్‌లో గణిత దినోత్సవ వేడుకలు



మాచర్లటౌన్ మేజర్‌న్యూస్: మాచర్ల పట్టణంలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్‌లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణంలోని ప్రముఖ వ్యాపారస్తులు కాలంగి నాగేశ్వరరావు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు గణిత ప్రాజెక్టు నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ అక్కినేని అనిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై రమాదేవి పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చండవరంలో సెమి క్రిస్మస్ వేడుకలు

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నాదెండ్ల మండల పార్టీ నాయకులు చందవరం గ్రామంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు. ఈవేడుకలలో మాజీ యం.పి.పి. కంజుల వీరారెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షులు గొంటు శ్రీనివాసరెడ్డి,పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చల్లా యగ్నేశ్వరరెడ్డి, బి.వి.రెడ్డి, గొంటు ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మారెడ్డిపై అక్రమకేసులు..పిన్నెల్లి సోదరుల పిరికిపంద చర్య

**అంతులేని అహంకారంతో పతనం అంచున వైసిపి**

**ఓడిపోతామన్న భయంతో అక్రమ కేసులు**

**భవిష్యత్తులో పరిణామాలు ఎదుర్కోక తప్పదు**

**మాజీఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**



పిడుగురాళ్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ :

ఓడిపోతామన్న భయంతో మాచర్ల టిడిపి ఇంచార్జ్ బ్రహ్మ రెడ్డి పై అక్రమ కేసులు పెట్టడం పిన్నెల్లి సోదరుల పిరికిపంద చర్య అని గురజాల మాజీ ఎమ్మెల్యే, టిడిపి సీనియర్ నేత యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. పిడుగురాళ్లని పార్టీ కార్యాలయంలో విడుదల చేసిన పత్రికా ప్రకటన చేశారు. మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ జూలకంటి బ్రహ్మారెడ్డి పై అక్రమ కేసులు, కేసు మీద కేసులు బనాయించడం చూస్తుంటే, పిన్నెల్లి సోదరుల పిరికితనానికి నిదర్శనంగా కనబడుతుందన్నారు. గత డిసెంబర్ 16న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై దాడి చేసి, మాచర్ల ఆఫీసు తగులబెట్టి ఆరోజు కూడా క్రిస్మస్ వేడుకలు జరుపుకోకుండా, నూతన సంవత్సర వేడుకలకు ఇబ్బంది పెట్టారన్నారు. ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు మాచర్ల పట్టణంలో, అదేవిధంగా నూతన సంవత్సర వేడుకలకి బ్రహ్మారెడ్డి గారిని లేకుండా చెయ్యాలని చెప్పి కంభంపాడు దగ్గర ఒక చిన్న యాక్సిడెంట్ ని, కిడ్నాప్ కేసు, ఎస్టి,ఎస్సి కేసు,307 కేసు ఇవన్నీ అక్రమ కేసులు బనాయించడం చూస్తుంటే, వీళ్ళు ఎన్నికల్లో ఓడిపోతారనే భయం పిన్నెల్లి సోదరులలో కనబడుతుంది అన్నారు. రాష్ట్రంలో అంతులేని అధికారం, అంతులేని అహంకారంతో వైసీపీ ప్రభుత్వం ఈ రోజు పతనం కొనితెచ్చుకుందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ ప్రభుత్వం పతనం అవ్వడం ఖాయమన్నారు. అందుకే దాదాపు 100 మంది ఎమ్మెల్యేలను మార్చాలనే ప్రయత్నంలో జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడంటే వీళ్ళు ఎంత భయంకరంగా రాష్ట్రాన్ని పరిపాలించారో కూడా అర్థమవుతుందన్నారు. అందుకే మాచర్ల పోలీసులు కూడా ఎన్నిసార్లు చెప్పినా కూడా వీళ్ళ ప్రవర్తనలో మార్పు రావడం లేదన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా మాచర్లలో జూలకంటి బ్రహ్మారెడ్డి గెలుపుని పిన్నెల్లి సోదరులు ఆపలేరన్నారు. వీళ్లకు సహకరించిన అధికారులు ముఖ్యంగా పోలీసు అధికారులు మీరు మీ ప్రవర్తనను మార్చుకోమని చాలాసార్లు చెప్పాము. అయినా మీరు తాత్కాలికమైన పోస్టింగుల కోసం తప్పుడు కేసులు బనాయించి ఇబ్బంది పెట్టే పరిస్థితి ఇంకా చేస్తావున్నారన్నారు.దానికి మీరు భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు ఉంటాయని చెప్పికూడా గుర్తుపెట్టుకోవాలి. పల్నాడులో ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎంత అధికార దుర్వినియోగం చేసినా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భయపడరు. ఖచ్చితంగా వచ్చే ఎన్నికల్లో పోరాడుతారన్నారు.గురజాల, మాచర్ల రెండు నియోజకవర్గాలపై తెలుగుదేశం జెండా ఎగురవేస్తామన్నారు. మాచర్లలో, గురజాలలో ఫ్యాక్షన్ రాజకీయాల్ని చేసిన వైసీపీ నాయకులకి బుద్ధి చెప్తామన్నారు. రాష్ట్రంలో కూడా తెలుగుదేశం - జనసేన పార్టీలు 155 సీట్లకు పైగా కూడా గెలిచి అధికారం కైవసం చేసుకుంతుందాన్నారు. అక్రమార్కులు అక్రమంగా, ఇష్టారాజ్యంగా బరితెగించిన వైసిపి నాయకులు,వారికి సహకరించిన అధికారులు తప్పకుండా ఇబ్బంది పడే పరిస్థితులు మాత్రం ఉంటాయనే సంగతి కూడా గుర్తుపెట్టుకోవాలన్నారు. జూలకంటి బ్రహ్మారెడ్డి గారికి ఎన్ని అవాంతరాలు ఎదురైనా కార్యకర్తలు అండగా ఉన్నారన్నారు. ఎటువంటి భయపడే పరిస్థితులు లేవు. తప్పుడు కేసులకి వెనుకడుగు వేసే పరిస్థితులు కూడా లేవన్నారు. పిన్నెల్లి సోదరుల మాటలు విని ఇంకా వీళ్ళు ఎంత భయపడుతున్నారంటే వీళ్ళు ఓటమి అంచున ఉన్నారనే సంగతి కూడా గుర్తుపెట్టుకోకుండా ఇంకా కొంతమంది పోలీసులు వీళ్ళకి వత్తాసు పలికితే దానికి మీరే సమస్యలు కొనితెచ్చుకున్నవారవుతారనే సంగతి కూడా గుర్తుపెట్టుకోవాలన్నారు. తప్పుడు కేసుల విధానాన్ని మేము పూర్తిగా ఖండిస్తున్నామని య రపతినేని పేర్కొన్నారు.

## చర్చి స్థలాన్ని ఆక్రమించాలని చూస్తే ఉపేక్షించేది లేదు: ఎమ్మెల్యే కాసు



దాచేపల్లి, మేజర్ న్యూస్: చర్చిలకు సంబంధించిన భూములను ఆక్రమించేందుకు చూస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని గురజాల నియోజకవర్గం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. నాలుగు రోజులు క్రితం ఇరికేపల్లి గ్రామంలోని ఆంధ్ర ఇవాంజికల్ లూథరన్ చర్చ్ భూమి పై జరిగిన వివాదాలు పై గురువారం నారాయణపురం ఆర్ అండ్ బి బంగ్లాలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని ఇరికేపల్లి లూథరన్ చర్చ్ సంఘస్తులు కలిశారు.ఈ సందర్భంగా గత రెండు వందల సంవత్సరాలుగా బ్రిటిష్ కాలం నుండి చర్చికి సంబంధించిన స్థలాన్ని అక్రమిచ్చేందుకు నడికుడికి చెందిన కొందరు వ్యక్తులు జెసిబితో స్థలంలోకి చొరబడి చదును చేసేందుకు ప్రయత్నిస్తుండగా లూథరన్ సంఘ పెద్దలు ఆపే క్రమంలో వారిపై నడికుడి కి చెందిన వారు దాడి చేశారని తెలిపారు, సదరు విషయాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి వివరించారు స్పందించిన కాసు మహేష్ రెడ్డి చర్చికి సంబంధించిన పత్రాలను పరిశీలించి చర్చికి సంబంధించిన స్థలాన్ని ఎవరు ఎంతటి వారైనా ఆక్రమించాలని చూసిన ఉపేక్షించేది లేదని, అలా ఎవరైనా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, లూథరన్ చర్చ్ సంఘానికి సంబంధించిన స్థలం చర్చి కిందే ఉంటుందని ఎటువంటి ఆందోళన చెందవద్దని నేనున్నానంటూ సంఘస్తులకు భరోసా ఇచ్చారు చర్చి కి సంబంధించిన స్థలంలోకి ఎవరు వచ్చినా చర్యలు తీసుకోవాలంటూ పోలీస్, రెవిన్యూ అధికారులను ఆదేశించారు.ఈసందర్భంగా సమస్య పై ఎమ్మెల్యే కాసు స్పందించిన తీరుకు లూథరన్ సంఘస్తులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. సంఘ పెద్దలు పప్పుల. విజయ భాస్కరరావు, పప్పుల శ్రీనివాస రావు, పప్పుల సుందరావు, బాబు రావు,జంగం రామయ్య, జాల అశోక్‌కుమార్, పప్పుల ఆంజనేయులు, బత్తుల. కాసులు, గాలి.మనోజ్ కుమార్, నాగభూషణం, ఉస్తెల.లక్ష్మీ నారాయణ, మహిళలు, యూత్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## సాతులూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థికి బహుమతి ప్రధానం



నాదెండ్ల, మేజర్ న్యూస్: జాతీయ వినియోగదారుల వారోత్సవాలు పురస్కరించుకొని గత నెల రోజులుగా అన్ని జిల్లా పరిషత్ హై స్కూళ్లలో పౌరసరపాల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల చట్టం గురించి అవగాహన కార్యక్రమాలు, క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సాతులూరు జిల్లా పరిషత్ హై స్కూల్‌కు చెందిన పి పూర్ణమనోహర్ విద్యార్థి వినియోగాలు చట్టం గురించి నిర్వహించిన వివిధ పరీక్షల్లో ప్రతిభ చూపాడు. శుక్రవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో విద్యార్థికి జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డి.ఆర్.ఓ పద్మశ్రీ బహుమతి ప్రధానం చేశారు.

# వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేనే పోటీ చేస్తా: బ్రహ్మానాయుడు

**నడిగడ్డ మిర్చి పంట ధ్వంసంపై స్పందించిన ఎమ్మెల్యే**

**టిడిపి అధికారంలోకి వస్తే మండలాలు, సచివాలయాలు, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు పంచుకుంటారంటా విమర్శించిన ఎమ్మెల్యే బొల్లా**



వినుకొండ మేజర్ న్యూస్: సిఎం జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు ప్రతి పక్షాలకు సవాల్ విసిరారు...వినుకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏ ఎల్లమ్మ, పుల్లయ్య పోటీ చేయరని బొల్లా బ్రహ్మానాయుడు పోటీ చేస్తాడని యుద్ధానికి (2024 ఎన్నికలకు) సిద్ధంగా ఉంటాను. మీరు సిద్ధంగా ఉండాలని ప్రతి పక్షాలకు సవాల్ విసిరారు. టిడిపి గెలిస్తే పోలీస్ స్టేషన్లు, మండల కార్యాలయాలు, సచివాలయాలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు పంచుకుంటారంటా అంటూ ఎమ్మెల్యే విమర్శించారు. పట్టణంలో నయుమ్ బ్యాచ్ కి చెందిన వారు అరాచకాలకి పాల్పడితే ఎర్రగా కనిపిస్తోందని ఎమ్మెల్యే మాస్ వార్నింగ్ ఇచ్చారు. నడిగడ్డలో గత సోమవారం జరిగిన మిర్చి పంట ధ్వంసం సంఘటన పై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు మాట్లాడుతూ పచ్చని పొలాలు నాశనం చేసే నీచమైన పనులు బ్రహ్మానాయుడు ప్రోత్సాహించడన్నారు, టిడిపి వారే పిక్కోని వైసిపి జెండాలను పాతారని ఆయన విమర్శించారు. పలాన వ్యక్తి పంట ను ధ్వంసం చేసాడని తెలపండి అని ఆయన ప్రశ్నించారు.